# గౌతమి



చలసాని వసుమతి

# గౌతమి (అహల్య)

శ్రీమతి చలసాని వసుమతి

మాధురి ప్రచురణలు

విజయవాడ

2011

**Gothami** (Ahalya)
*by*
*Smt. Ch. Vasumathi*

*First Edition :* **February 2011**

©*Author*

*Title Design :* **Bapu**

*For copies :*
**CHALASANI VASUMATHI**
60-8-2, 5th lane
Siddhardha Nagar
Vijayawada - 520 010
Ph : 2474122

**Visalandhra Book House**
All Branches

*Type Setting :*
**Srishti Media**
**99894 10001**

*Printed at :*
**Sai Likitha Printers**
Hyderabad

Price : Rs. **75/-**

# గౌతమి (అహల్య)

**పూ**బంతులతో నవ వధూవరులు ఆడుకుంటున్నట్లు కాలం సూర్య చంద్రులతో ఆడుకుంటూ సృష్టిని చేతులతో బిగించుకుంటుంది. శతానందుడు యువకుడయ్యాడు. బాల్యంలోనే మహాయోగి అయిన జనకుని ఆస్థానంలో పౌరోహిత్యాన్ని నేర్చుకుని పేరుప్రఖ్యాతులు పొంది మహాతపసంపన్నుడయిన గౌతమునికి పుత్రుడు అన్పించు కున్నాడు. ఇంతేకాదు. కళ్యాణరాముని వివాహానికి పురోహితుడయి ఎందరో మహా ఋషులు, చక్రవర్తులతో ప్రశంసలు పొందిన మహాతేజస్వి శతానందుడిగా పరిపూర్ణుడయ్యాడు. తన తల్లి శాపవిమోచనం పొంది పునీతురాలయిందని ఆశీర్వాదం తీసుకోమని విశ్వామిత్రుని ఆజ్ఞతో తల్లిని చూడాలని వచ్చాడు. తను పది సంవత్సరాలు మాతాపితలతో పెరిగిన అపూర్వ ఆశ్రమమిది. గుర్తుకు వస్తోంది... మహత్తరమైన మాతృ ప్రేమను పొందుతూ తను తాపసుల మధ్య పెరిగిన ఆశ్రమమిది.

ఎన్నో సంవత్సరాల నుండి, ధ్యానంలో ఉన్న తల్లిని చూడబోతున్నాడు. ఇప్పటికీ జ్ఞాపకం అమ్మ కళ్ళనీళ్ళతో తనను కౌగిలించుకుని దుఃఖిస్తూ తనతో కొంతదూరమైనా రాకుండా వెనుతిరిగి వెళ్ళిపోయింది.

తను ఆడుకున్న ఆశ్రమ పరిసరాలను పరిశీలించాడు. అడ్డువచ్చిన మబ్బు వెనుక వున్న చంద్రునిలా ఉంది. తను పెరిగిన పర్ణశాల కూడా కూలిపోయివుంది. చెట్లన్నీ మోడువారిపోయివున్నాయి. ఫలవృక్షాలన్నీ వెలవెల బోతున్నాయి. లతలకు దోహదం లేక జీవంలేని విధంగా పడివున్నాయి. ప్రశాంతత, సామరస్యం, స్నేహం ఉండి పరిపూర్ణమైన జీవితంలో ఉండే ఆనందఛాయలు కలిగిస్తున్నవి ఆశ్రమ

పరిసరాలు. తరతమ భేదం లేకుండా నిర్భయంగా పరస్పరం సౌహార్ద్రంతో తరులు, తీగలు, వృక్షాలు, జంతువులు ఇప్పుడిప్పుడే తిరిగి సహజత్వాన్ని పొందేట్లుగా చలిస్తున్నాయి. కానీ ఏదో పెద్ద లోపం. తన చిన్నతనంలో ఉన్న బాటసారులకు నీడనిచ్చే తరువుల క్రింద ధ్యానంతో ఉన్న ఋషులు, సమిధలు, దర్భలు తీసుకుని తిరుగుతూ తనతో ఆడుకొన్న వేద విద్యార్థులు లేరు. ఆప్యాయంతో పలుకరించే మైత్రేయులవారు లేరు.

రంగవల్లులతో అలరారే పర్ణశాల వాకిళ్ళన్నీ వెలసిపోయినట్లున్నాయి. శుకసారికల పంజరాలన్నీ అస్థిపంజరాల్లా ఉన్నాయి. నందనవనంలా అందరి హృదయాలను అలరించిన తన తండ్రి ఆశ్రమం ఇలా ముళ్ళతీగలతో కప్పబడివుంది. వేదఘోషతో అలరారే గురుకులం శిథిలమైనా, ఓంకారధ్వనిని అజ్ఞాతంగా ప్రతిధ్వనింప చేస్తోంది. శతానందునికి దుఃఖం కలిగింది.

గౌతమీనది తీరానికి వెళ్ళి సేద తీర్చుకుని తల్లి ఎక్కడున్నదో అనుకునే సమయంలో ఎదురుగా గౌతమీ నదిలో తటిల్లతలా ఒక స్త్రీమూర్తి అప్పుడే స్నానం ముగించి తీరానికి వచ్చింది. మానవులు, దేవతలు, అమరులు సమీపించి చూడలేని మహాతేజంతో ఉంది. మంచుమేఘాలు కప్పిన పూర్ణచంద్రుని కాంతిలా నీటిమధ్యలో కిరణాల కాంతి స్పష్టంగా కన్పించక నేత్రాలకు అందని తేజస్సుతో ప్రకాశిస్తోంది.

'అమ్మా!' ఆర్ద్రతతో కన్నీళ్ళు ఉబికి వస్తుంటే ఆమె పాదాల దగ్గర సాష్టాంగ నమస్కారం చేశాడు తన్మయత్వంతో.

'శతానందా!' పిలిచింది అహల్య. ఆ పిలుపులో సృష్టిలోని తల్లిప్రేమంతా రంగరించి ఉంది. బిడ్డను లేవదీసి కౌగిలించుకుంది. కన్నీళ్ళు చెరువులయ్యాయి.

అమ్మా! ఏమిటిది? అన్నట్లున్న బిడ్డచూపులకు ఆ విశాలనేత్రాలు వాలిపోయాయి.

"రా తండ్రీ" అన్నది బిడ్డ చేయి అందుకుని ఆ మాతృమూర్తి అహల్య ఆశ్రమం లోనికి అడుగుపెడుతూ.

ఆమె కాలు పెట్టగానే వడలి పడిపోయిన పచ్చగడ్డి అంతా కళకళలాడింది. ఆశ్రమంలోని తరువులలో కదలికలేర్పడ్డాయి. ఏదో అజ్ఞాత శక్తి వచ్చి ఆశీర్వదించినట్లు నందనవనమయినది. గౌతముడు మరో దారిన వెళ్లాడు.

శతానందుడు అహల్య ఆశ్రమ ప్రాంగణంలోనికి ప్రవేశించారు.

## 1

పంచభూతాల పరిష్వంగంలో ప్రకృతి ప్రతిస్పందిస్తూ, మౌనశిలను కూడా చైతన్య పరచే ఆహ్లాదమది. కలువలతో నిండిన సరోవరంలోని పాల నురుగులో కాంతులీనుతున్న పావన గౌతమీ నదిలో ఆమె పాదాల సౌందర్యం ఇనుమడిస్తోంది. శరత్పూర్ణిమ రాత్రి అది. శీతలపవనాల వయ్యారాలు ఆమె మేనును స్పర్శించి ధన్య మవుతున్నాయి. ఆమె పరిహాసం గౌతమీనదికి చంద్రహాసమై ఉప్పొంగిపోతోంది. స్వర్గంలోని ఏ దేవత గాని సాటిరాని మోహనరూపం ఆమెది. లతానికుంజాల మధ్య పచ్చని చిగురుల నీడలలో వెన్నెలతో దోబూచులాడుతూ సుకుమారమైన ఆమె ముంజేతులు తామర తూడులయి చిత్రంగా ఆ మానస గౌతమీ ప్రవాహంలో ప్రతి బింబిస్తున్నాయి. శాంతిని, ప్రశాంతిని, మౌనాన్ని, ఏకాంతాన్ని తనదిగా చేసుకున్న గౌతముని ఆశ్రమమది. కౌమారం దాటి యవ్వనంలోనికి అడుగుపెట్టిన అద్భుత లావణ్యవతి ఆ అపరంజి పేరు అహల్య.

ఆమె కురుల చివర పుష్పపరాగం జడపువ్వులా శోభనిస్తోంది. అంగసౌష్ఠవంలో హస్తిని, శంఖిని, చిత్తిని అంశలతో నిండిన పద్మినీజాతి యువతిలా భాసిల్లుతూ చూపరులను రంజింపజేస్తోంది. రమ్యమైన మకరందాన్ని నింపుకున్న చెక్కిళ్ళు కెంపు లీనుతున్నాయి. అధరాలను పుష్ప వికసిత పరాగమనుకుని పరిభ్రమిస్తున్న భ్రమరాల నుండి తప్పించుకోవడానికి ఆ వంపుసొంపుల ముంజేతులు అడ్డుపెడు తున్నాయి. తడిసిన కలువరేకుల లాంటి ఆమె కనులలో ఏవేవో రహస్యాలు దాగి దాగి దోబూచు లాడుతున్నాయి. స్వప్నాలు సుస్వరాలు విదితమవ్వాలని యవ్వనంతో ఉరుకులు పెడుతూ సుహాసిని అహల్య మరో గౌతమి అయింది.

# గౌతమి (అహల్య)

**పూ**బంతులతో నవ వధూవరులు ఆడుకుంటున్నట్లు కాలం సూర్య చంద్రులతో ఆడుకుంటూ సృష్టిని చేతులతో బిగించుకుంటుంది. శతానందుడు యువకుడయ్యాడు. బాల్యంలోనే మహాయోగి అయిన జనకుని ఆస్థానంలో పౌరోహిత్యాన్ని నేర్చుకుని పేరుప్రఖ్యాతులు పొంది మహాతపసంపన్నుడయిన గౌతమునికి పుత్రుడు అన్పించు కున్నాడు. ఇంతేకాదు. కళ్యాణరాముని వివాహానికి పురోహితుడయి ఎందరో మహా ఋషులు, చక్రవర్తులతో ప్రశంసలు పొందిన మహాతేజస్వి శతానందుడిగా పరిపూర్ణుడయ్యాడు. తన తల్లి శాపవిమోచనం పొంది పునీతురాలయిందని ఆశీర్వాదం తీసుకోమని విశ్వామిత్రుని ఆజ్ఞతో తల్లిని చూడాలని వచ్చాడు. తను పది సంవత్సరాలు మాతాపితలతో పెరిగిన అపూర్వ ఆశ్రమమిది. గుర్తుకు వస్తోంది... మహత్తరమైన మాతృ ప్రేమను పొందుతూ తను తాపసుల మధ్య పెరిగిన ఆశ్రమమిది.

ఎన్నో సంవత్సరాల నుండి, ధ్యానంలో ఉన్న తల్లిని చూడబోతున్నాడు. ఇప్పటికీ జ్ఞాపకం అమ్మ కళ్ళనీళ్ళతో తనను కౌగిలించుకుని దుఃఖిస్తూ తనతో కొంతదూరమైనా రాకుండా వెనుతిరిగి వెళ్ళిపోయింది.

తను ఆడుకున్న ఆశ్రమ పరిసరాలను పరిశీలించాడు. అడ్డువచ్చిన మబ్బు వెనుక వున్న చంద్రునిలా ఉంది. తను పెరిగిన పర్ణశాల కూడా కూలిపోయివుంది. చెట్లన్నీ మోడువారిపోయివున్నాయి. ఫలవృక్షాలన్నీ వెలవెల బోతున్నాయి. లతలకు దోహదం లేక జీవంలేని విధంగా పడివున్నాయి. ప్రశాంతత, సామరస్యం, స్నేహం ఉండి పరిపూర్ణమైన జీవితంలో ఉండే ఆనందఛాయలు కలిగిస్తున్నవి ఆశ్రమ

పరిసరాలు. తరతమ భేదం లేకుండా నిర్భయంగా పరస్పరం సౌహార్ద్రంతో తరులు, తీగలు, వృక్షాలు, జంతువులు ఇప్పుడిప్పుడే తిరిగి సహజత్వాన్ని పొందేట్లుగా చలిస్తున్నాయి. కానీ ఏదో పెద్ద లోపం. తన చిన్నతనంలో ఉన్న బాటసారులకు నీడనిచ్చే తరువుల క్రింద ధ్యానంతో ఉన్న ఋషులు, సమిధలు, దర్భలు తీసుకుని తిరుగుతూ తనతో ఆడుకొన్న వేద విద్యార్థులు లేరు. ఆప్యాయంతో పలుకరించే మైత్రేయులవారు లేరు.

రంగవల్లులతో అలరారే పర్ణశాల వాకిళ్ళన్నీ వెలసిపోయినట్లున్నాయి. శుకసారికల పంజరాలన్నీ అస్థిపంజరాల్లా ఉన్నాయి. నందనవనంలా అందరి హృదయాలను అలరించిన తన తండ్రి ఆశ్రమం ఇలా ముళ్ళతీగలతో కప్పబడివుంది. వేదఘోషతో అలరారే గురుకులం శిథిలమైనా, ఓంకారధ్వనిని అజ్ఞాతంగా ప్రతిధ్వనింప చేస్తోంది. శతానందునికి దుఃఖం కలిగింది.

గౌతమీనది తీరానికి వెళ్ళి సేద తీర్చుకుని తల్లి ఎక్కడున్నదో అనుకునే సమయంలో ఎదురుగా గౌతమీ నదిలో తటిల్లతలా ఒక స్త్రీమూర్తి అప్పుడే స్నానం ముగించి తీరానికి వచ్చింది. మానవులు, దేవతలు, అమరులు సమీపించి చూడలేని మహాతేజంతో ఉంది. మంచుమేఘాలు కప్పిన పూర్ణచంద్రుని కాంతిలా నీటిమధ్యలో కిరణాల కాంతి స్పష్టంగా కన్పించక నేత్రాలకు అందని తేజస్సుతో ప్రకాశిస్తోంది.

'అమ్మా!' ఆర్ద్రతతో కన్నీళ్ళు ఉబికి వస్తుంటే ఆమె పాదాల దగ్గర సాష్టాంగ నమస్కారం చేశాడు తన్మయత్వంతో.

'శతానందా!' పిలిచింది అహల్య. ఆ పిలుపులో సృష్టిలోని తల్లిప్రేమంతా రంగరించి ఉంది. బిడ్డను లేవదీసి కౌగిలించుకుంది. కన్నీళ్ళు చెరువులయ్యాయి.

అమ్మా! ఏమిటిది? అన్నట్లున్న బిడ్డచూపులకు ఆ విశాలనేత్రాలు వాలిపోయాయి.

"రా తండ్రీ" అన్నది బిడ్డ చేయి అందుకుని ఆ మాతృమూర్తి అహల్య ఆశ్రమం లోనికి అడుగు పెడుతూ.

ఆమె కాలు పెట్టగానే వడలి పడిపోయిన పచ్చగడ్డి అంతా కళకళలాడింది. ఆశ్రమంలోని తరువులలో కదలికలేర్పడ్డాయి. ఏదో అజ్ఞాత శక్తి వచ్చి ఆశీర్వదించినట్లు నందనవనమయినది. గౌతముడు మరో దారిన వెళ్లాడు.

శతానందుడు అహల్య ఆశ్రమ ప్రాంగణంలోనికి ప్రవేశించారు.

## 1

పంచభూతాల పరిష్వంగంలో ప్రకృతి ప్రతిస్పందిస్తూ, మౌనశిలను కూడా చైతన్య పరచే ఆహ్లాదమది. కలువలతో నిండిన సరోవరంలోని పాల నురుగులో కాంతులీనుతున్న పావన గౌతమీ నదిలో ఆమె పాదాల సౌందర్యం ఇనుమడిస్తోంది. శరత్పూర్ణిమ రాత్రి అది. శీతలపవనాల వయ్యారాలు ఆమె మేనును స్పర్శించి ధన్య మవుతున్నాయి. ఆమె పరిహాసం గౌతమీనదికి చంద్రహాసమై ఉప్పొంగిపోతోంది. స్వర్గంలోని ఏ దేవత గాని సాటిరాని మోహనరూపం ఆమెది. లతానికుంజాల మధ్య పచ్చని చిగురుల నీడలలో వెన్నెలతో దోబూచులాడుతూ సుకుమారమైన ఆమె ముంజేతులు తామర తూడులయి చిత్రంగా ఆ మానస గౌతమీ ప్రవాహంలో ప్రతి బింబిస్తున్నాయి. శాంతిని, ప్రశాంతిని, మౌనాన్ని, ఏకాంతాన్ని తనదిగా చేసుకున్న గౌతముని ఆశ్రమమది. కౌమారం దాటి యవ్వనంలోనికి అడుగుపెట్టిన అద్భుత లావణ్యవతి ఆ అపరంజి పేరు అహల్య.

ఆమె కురుల చివర పుష్పపరాగం జడపువ్వులా శోభనిస్తోంది. అంగసౌష్ఠవంలో హస్తిని, శంఖిని, చిత్తిని అంశలతో నిండిన పద్మినీజాతి యువతిలా భాసిల్లుతూ చూపరులను రంజింపజేస్తోంది. రమ్యమైన మకరందాన్ని నింపుకున్న చెక్కిళ్ళు కెంపు లీనుతున్నాయి. అధరాలను పుష్ప వికసిత పరాగమనుకుని పరిభ్రమిస్తున్న భ్రమరాల నుండి తప్పించుకోవడానికి ఆ వంపుసొంపుల ముంజేతులు అడ్డుపెడు తున్నాయి. తడిసిన కలువరేకుల లాంటి ఆమె కనులలో ఏవేవో రహస్యాలు దాగి దాగి దోబూచు లాడుతున్నాయి. స్వప్నాలు సుస్వరాలు విదితమవ్వాలని యవ్వనంతో ఉరుకులు పెడుతూ సుహాసిని అహల్య మరో గౌతమి అయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2134**

* * *